

# ఉద్యోగుల ఆరోగ్యంపై

# కలెక్టర్ శ్రద్ధ

## కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ సంఘాలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంకల్పించి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉద్యోగుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపిన జిల్లా కలెక్టర్ ముజామిల్‌ఖాన్ పట్ల ఉద్యోగ సంఘాలు ప్రశంసలు కురిపిస్తున్నాయి. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించిన విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.మాలతి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.బెజవాడ సైదులు, డీసీహెచ్ఎస్ డా.రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ మెడికల్ క్యాంపు విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించడంతో పాటు, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అధికారులు, ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనపై వైద్యాధికారులు కలెక్టర్ సూచనలు చేశారు. ప్రత్యేక వైద్య శిబిరంలో అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కేంద్రాలు, శాంపిల్ కలెక్షన్ కేంద్రాలు, ఉద్యోగులు కన్సల్టేషన్ చేసేందుకు వీలుగా వైద్యులను అందుబాటులో ఉంచారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఉద్యోగిని వైద్యులు పరీక్షించి, వారి మెడికల్ హిస్టరీ తెలుసుకొని అవసరమైన పరీక్షలు చేశారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో అధికారులు, ఉద్యోగులకు సిబిపి (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) పరీక్ష నిర్వహించి హిమోగ్లోబిన్ రక్త కణాల సంఖ్య, తెల్ల రక్త కణాల వివరాలను, ఆర్.బి.ఎస్. (రాండమ్ బ్లడ్ షుగర్) ద్వారా మధు మేహం స్థాయి, ఎల్.ఎఫ్.టి. ద్వారా కాలేయ పనితీరు, ఆర్.ఎఫ్.టి. పరీక్ష ద్వారా కిడ్నీల పనితీరు, థైరాయిడ్ ప్రొఫైల్ లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు, ఈసీజీ, కాల్షియం, బి12, డి3 మొదలగు పరీక్షలను నిర్వహించడం జరిగింది. పరీక్షల ద్వారా వచ్చిన ఫలితాలు వారి వారి మొబైల్ లకు వాట్సాప్ ద్వారా పంపడం, ఫలితాల ప్రకారం పాటించాల్సిన డైట్ వివరాలు, చేయాల్సిన మెడిటేషన్, తీసుకోవాల్సిన మందులపై వైద్య నిపుణులతో అవసరమైన సహకారం, సలహాలను అందజేయడం జరుగుతుంది. గురువారం నాటి ప్రత్యేక వైద్య శిబిరానికి 287 మంది పురుష, 140 మంది మహిళా ఉద్యోగులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో 102 మందికి మధుమేహం, బీపీ పరీక్షలు, 85 మందికి ఈసీజి పరీక్షలు నిర్వహించారు. 346 మందికి వివిధ పరీక్షల నిమిత్తం రక్త నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు మాట్లాడుతూ, తాము ఆరోగ్యవంతంగా ఉండేలా, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. వైద్య పరీక్షల వలన వైద్య అధికారుల సూచనలతో భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉంటూ, తమ విధులను సమర్థవంతంగా నిర్వహించ గలుగుతామని అన్నారు. ఉద్యోగుల ఆరోగ్య నిమిత్తం ప్రత్యేక శ్రద్ధతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గతంలో సైతం పరీక్షలు నిర్వహించామని ప్రస్తుతం మరో సారి జిల్లా ఆసుపత్రిలో పని చేసే ఫిజిషియన్ తో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరానికి కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్యలు, అధికారులు, ఉద్యోగులందరూ వినియోగించుకున్నార ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.బి.సైదులు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్ తెలిపారు.

డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.బెజవాడ సైదులు, డీసీహెచ్ఎస్ డా.రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులుగా డా.రామారావు, డా.వెంకట రమణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డా.కృపా ఉషశ్రీ, డా.బొలికొండ శ్రీనివాసరావు, డా.మంగళ, డా.ప్రసన్నజ్యోతి, డా.ఎం.నాగేశ్వరరావు, డా.బి.నాగేశ్వరరావు, డా.శ్రావణ్, డా.బాలకృష్ణ, డా.శ్రేష్ట, డా.అరుణ్, డా.రామకృష్ణ, డా.ఫణికుమార్, డా.మణికుమార్, డా.ప్రేమలత, సూపర్‌వైజర్లు శ్రీకాంత్, వెంకటరెడ్డి, స్టాఫ్ నర్సులు పదిమంది, ఏఎన్ఎంలు పది మంది, పదిమంది ల్యాబ్ సిబ్బంది, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాగా ఉద్యోగుల ఆరోగ్యంపై అత్యంత శ్రద్ధ చూపిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌కు టీఎన్‌జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అఫ్జల్ హసన్, ఆర్‌వీఎస్ సాగర్, రాష్ట్ర నాయకులు నందగిరి శ్రీను ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు. జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.




వైద్య శిబిరంలో అదనపు కలెక్టర్‌కు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న డీసీహెచ్ఎస్ డా.రాజశేఖర్ గౌడ్




శిబిరాన్ని ప్రత్యక్షంగా పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, డీసీహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్